## మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

2 లో




# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 19 | జూన్ | 2023 | పేజీలు : 8


# తెలంగాణ గర్వపడేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

### కరీంనగర్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాం

### 21న కేబుల్ బ్రిడ్జిని ప్రారంబించనున్న

### రాష్ట్ర ఐటి శాఖ, పురపాలక మంత్రి కెటిఆర్

### మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జూన్ 18( మనం న్యూస్): ప్రపంచస్థాయి సాంకేతికతతో, అబ్బురపరిచే పరిజ్ఞానంతో టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణాన్ని తెలంగాణ గర్వపడేలా రూపొందించడం జరిగిందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు . ఆదివారం కరీంనగర్ పట్టణంలోని వి కన్వేన్షన్ హాల్ లో కేబుల్ బ్రిడ్జ్ ప్రారంభ వేడుకలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ కు తలమానికంగా నిలువనున్న కేబుల్ బ్రీడ్జిని రాష్ట్ర ఐటి పురపాలక శాఖమాత్యులు కేటి ఆర్ చేతుల మీదుగా ఈనెల 21 కేబుల్ బ్రిడ్జీని ప్రారంభించడం జరుగుతుందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.అనంతరం మంత్రి కె టి ఆర్ మానేరు రివర్ ఫ్రంట్ ను వీక్షించి, సాంస్క ృతిక కార్యక్రమాల తరువాత సభ ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి గంగుల కోరారు. నగరాన్ని ఆనుకొని 24 టియంసీల మానేరు నది ఏ నగరంలో లేదని, అంతటి అద్భుతమైన మానేరు ఉన్న కరీంనగర్ ను అద్భుతంగా తీర్చిదిద్దేలా కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ పనులను ప్రారంభించు కోవడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా కేబుల్ బ్రిడ్జిపై 30గీ10 సైజులో స్క్రీన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని దక్షిణ భారతదేశంలోనే గోప్ప పర్యాటక నగరంగా కరీంనగర్ వెలుగొందనుందని అన్నారు. గతంలో కల్లోలిత ప్రాంతంగా,గుంతలమయ్యమైన రోడ్లు వెనకబడిపోయిన నగరంగా ఉన్న కరీంనగర్ జిల్లాను అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగిందని, ఇప్పుడు నగరంలో ఏమూల చూసిన అద్భుతమైన రోడ్లు, లైటింగ్ సిస్టంతో మౌలిక సదుపాయాలు కల్పించి అద్భుతంగా దిద్దడం జరిగిందని తెలిపారు. ఈ నెల 22 న కూడ కేబుల్ బ్రిడ్జి వద్ద సాయంత్రం సాంస్క ృతిక కార్యక్రమాలు ఉంటాయని మంత్రి తెలిపారు.ఈ నెల 21,22 తేదీల్లో ప్రజలందరూ పాల్గొనలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, కేబుల్ బ్రిడ్జికరీంనగర్ కు ఓ ఐకాన్ గా నిలువనుందని, ఇంతఅద్భుతమైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేసిన అధికారులు కష్టపడి పనిచేశారని వారందరికి కృతజ్ఞతలను తెలియజేశారు. రానున్న రోజులలో కేబుల్ బ్రిడ్జి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేందుతుందని తెలిపారు. దేశంలో కేబుల్ బ్రిడ్జ్, రివర్ ఫ్రంట్ ఉన్న జిల్లా ఎక్కడ లేదని,2 సంవత్సరాలలో బాగా మార్పు వస్తుందన్నారు. అంతకుముందు మంత్రి కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ వద్ద ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై. సునీల్ రావు, అదనపు కలెక్టర్లు జి.వి. శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, ఆర్డిఓ ఆనంద్ కమార్, ఎసిపి తులశ్రీనివాస్, గ్రందాలయ చైర్మన్ పోన్న అనీల్ కమార్, మార్కెట్ కమిటి చైర్మన్ రెడ్డవేణి మదు, సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణ, మాజి ఎమ్మెల్సి నారాదాసు లక్ష్మ్ ణ్ రావు, కొత్తపెల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, యంపిపి లక్ష్మయ్య, ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు ,మున్సిపల్ కమీషనర్ సేవాఇస్లావత్, వివిధ శాఖల అధికారులు కార్పొరేటర్లు తదితరులు, పాల్గోన్నారు.

## మల్కపేట ట్రయల్ రన్

# విజయవంతం

2 లో



# కెసిఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా..?

### - అభివృద్ధి, అప్పులు, హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### - డిపాజిట్లు గల్లంతైన కాంగ్రెస్‌కు 45 సీట్లా..?

### : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, జూన్ 18 (మనం న్యూస్): ‘‘ తెలంగాణకు ఐదు లక్షల కోట్ల రూపాయల నిధులిచ్చామని మేం లెక్కలతో సహా వివరించాం... నేను సవాల్ చేస్తున్నా... దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నాం.. చర్చకు మీరు సిద్ధమా..? మీకు దమ్ముంటే తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారు? ఎంత అప్పు చేశారు? హామీలెందుకు అమలు చేయలేదు? జీతాలెవందుకు ఇవ్వలేకపోతున్నారనే అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధమా?’’ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కమార్ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో 45 సీట్లు వస్తాయని రేవంత్ రెడ్డి చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికల్లో డిపాజిట్లే రాని పార్టీకి అన్ని సీట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయించుకున్న సర్వేలో 45 సీట్లు వస్తాయని రాసుకోవడం కంటే... 100 సీట్లు వస్తాయని కూడా చెప్పుకోలేని స్థితిలో ఆ పార్టీ నేతలున్నారని ఎద్దేవా చేశారు.



మహా జనసంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావుతో కలిసి ఉదయం ఆర్టీసీ కాలనీలోని డాక్టర్ లక్ష్మణ్ ఇంటికి వెళ్లి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనపై రూపొందించిన పుస్తకాన్ని

మిగతా 2లో..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇల్లంతకుంట, జూన్ 18 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను సందర్శించి,తరగతి గదిలో కూర్చొని పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు తీసుకుని వారిని శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో పూర్వవిద్యార్థులు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య, భూమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## వలస కార్మికులను దోచుకోవడాన్ని అరికట్టాలి

### : సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్




హుజురాబాద్ రూరల్, జూన్ 18 (మనం న్యూస్)ః వలస కార్మికుల ను దోచుకోవడాన్ని అరికట్టాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పు ల శంకర్ అన్నారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల కేంద్రంలోని రైస్ మిల్ ,సీడ్ మిల్లులో, పనిచేస్తున్న హమాలి ఆపరేటర్స్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని యజమాన్యాలు అమలు చేయడం లేదన్నారు. తక్కువ కూలీ రేట్లు ఇస్తూ కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు పని ప్రదేశంలో కనీస వసతులు కనీస సౌకర్యాలు , పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కల్పించకుండా యజమా న్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. యాజమాన్యాలు చేసే దోపిడిని అడ్డుకునేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటియు మండల నాయకులు తుముల కుమారస్వామి , రాచపల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా..?

మొదటి పేజీ తరువాయి..

బహుకరించారు. మోదీ పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. అక్కడి నుండి కరీంనగర్ రూరల్ మండలం బద్దిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో బీజేపీ కార్యకర్తలతో బండి సంజయ్ అల్పాహార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ సహా కార్యకర్తలంతా సొంతంగా తమ తమ ఇండ్ల నుండే అల్పాహారాన్ని తెచ్చుకున్నారు. అందరూ కలిసి ఆత్మీయంగా మాట్లాడుకుంటూ అల్పాహారం తిన్నారు. అనంతరం మహా జనసంపర్క్ అభియాన్ ఉద్దేశాలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలతోపాటు రాబోయే రోజుల్లో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశమై మోదీ 9 ఏళ్ల పాలనా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తున్న పథకాలను రద్దు చేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. అదే సమయంలో పథకాలు మంచివైనా ప్రజలకు న్యాయం జరగకపోతే ఆ పథకంలోని లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే పనిచేస్తున్నాయని, కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతిచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు ఎట్లా ప్రత్యామ్నాయం అవుతుందని, దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో డిపా జిట్లు కూడా రాలేదన్నారు. మహిళల దుస్తులపై హోంమంత్రి మాట్లాడ టం సిగ్గుచేటని సంజయ్ విమర్శించారు. అసలు ఈ రాష్ట్రానికి హోం మంత్రి ఉన్నడా? హోంమంత్రి బాధ్యత ఏనాడైనా నిర్వర్తించాడా? హిందు మహిళల పుస్తెలతాడు తీయించినప్పుడు, బొట్టు తీయించి నప్పుడు, పూలు, గాజులు, వాచీలు తీసేయించినప్పుడు హోంమంత్రి ఎటు పోయిండని? ప్రశ్నించారు. బిజెపి వ్యక్తులపై ఆధారపడి పనిచేసే పార్టీ కాదు, పార్టీ సింబల్ పై ఎవరు పోటీ చేసినా గెలిచే విధంగా బీజేపీని బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రజల గొంతులు తడిపిన 'మిషన్ భగీరథ'

### జడ్పీటిసి సభ్యులు గీకురు రవీందర్

చిగురుమామిడి, జూన్ 18 (మనం న్యూస్)ః కెసిఆర్ ఆలోచనల మేరకు రూపొందించిన మిషన్ భగీరథ పథకం తెలంగాణ ప్రాంత ప్రజల గొంతులు తడిపి దాహార్తిని తీర్చుతోందని జడ్పీటిసి సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మంచి నీళ్ల పండుగ కార్యక్రమాన్ని ఆదివారం మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగు నీటిని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కలుషితమైన నీరు, అధిక మోతాదులో ఫ్లోరైడ్ వలన ఫ్లోరోసిస్ వ్యాధి, కలరా, టైఫాయిడ్, మూత్ర పిండాల వ్యాధుల బారిన పడే వారన్నారు. ప్రస్తుతం గోదావరి, కృష్ణ నదుల నుండి ఉపరితల జలాలతో అంతర్గత పైప్పులైన్ల ద్వారా ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి శుద్ధి చేయబడ్డ నీళ్లు అందిస్తున్నది తెలగాణ ప్రభుత్వమని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రశంసిస్తూ దేశములో సమగ్ర నీటి పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రముగా కితాబిచ్చిందని ఆయన గుర్తు చేశారు. అంతేగాక దీనిని ఆదర్శంగా హర్ ఘర్ జల్ పథకం పేరుతో దేశం మొత్తానికి అమలు చేయాలనడం తెలంగాణకు గర్వకారణమన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గ్రామ ప్రత్యేకాధికారి రాకేష్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎఈ వినయ్ సాయి, పంచాయితీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, సెర్ప్ మహిళలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి కొప్పుల



వెల్గటూర్, జూన్18 (మనం న్యూస్): మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న బందెల లక్ష్మి, పల్లెర్ల నర్సమ్మలను ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ లు పరామర్శించి వారి అరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు. స్థంభంపల్లి గ్రామంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన రామిళ్ల సాగర్ ను వారి స్వగృహం లో పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వెంట జెడ్పీటీసీ సుధారాణి,మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, భారాస మండల అధ్యక్షుడు చల్లూరిరామచంద్రం గౌడ్, నాయకులు జూపాక కుమార్, రామస్వామి ఉన్నారు.

## 20 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం అమలుకు ఉత్తర్వులు

### ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



మెట్ పల్లి, జూన్ 18 (మనం న్యూస్)ః కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 20 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం అమలుకు ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దూప దీపం నైవేద్యం పథకం కింద ఆదాయం లేని ఆలయాలకు ప్రతి నెలకు ఆరు వేల రూపాయల చొప్పున ప్రభుత్వం అందించనుందని చెప్పారు. ఈ నిధుల్లో ధూప దీప నైవేద్యాలకు రెండు వేల రూపాయలు, మిగిలిన నాలుగు వేల రూపాయలు అర్చకులకు చెందుతుందని తెలిపారు. ఈ నిధులను త్వరలో పది వేల రూపాయలకు పెంచనున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో... అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

కరీంనగర్, జూన్ 18 (మనం న్యూస్)ః ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో కరీంనగర్‌కు చెందిన అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి కళాశాల కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. ఈ విద్యాసంస్థలకు చెందిన బి.లోకేష్ 115వ ర్యాంకు సాధించగా, ఏ.ఇషాంత్ రెడ్డి 282 వ ర్యాంకు, అభిరామ్ 306, శశిప్రీతమ్ 467, వాగ్దేవి 660, వివేకవర్ధన్ 916, బి.ప్రవీణ్ 1012 వ ర్యాంకు, సాయిచరణ్ 1176, గౌతమ్ 1245, రిషి 1297, అభినయ్ 1331, కౌశిక్ 1365 వ ర్యాంకులు సాధించి కళాశాల అప్రతిహత విజయాలను కొనసాగించారు. అదే విధంగా అనుదీప్ 1413వ ర్యాంకు, ఏ.వంశీ కృష్ణ 1905, రోహిత్ 1956, శ్రీనివాస్ 2040, శ్రీహర్ష 2173, ఉజ్వల్ 2257వ ర్యాంకు, సంపత్ 2282, వేణుగోపాల్ 2363, టి. వైష్ణవి 2390, అభినవ్ 2488, ప్రణతి 2808, అఖిల్ 2951, బి. శ్రీజిత్ 3064, శ్రీసదన్ 3423, వినయ్ 3499 వ ర్యాంకు, అధిత్య 3518, కుష్టి 3585, శ్రీచరణ్ 3769, సుహాసిత 3784 వ ర్యాంకు, ఎన్. విష్ణుతేజ 3928, అఫ్తాబ్ 4186, ప్రసూన 4500, కె. సాయిధిక్షిత్ 4576, ఆసూశ్రీ 4589 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ విద్యాసంస్థల విజయ పరంపరను కొనసాగించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.






## ఘనంగా చిట్కూరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



కొత్తపల్లి, జూన్ 18 (మనం న్యూస్ ): రైతు సంఘం నాయకులు, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత, బిజెపి సీనియర్ నాయకులు చిట్కూరు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిట్కూరి శ్రీనివాస్‌ను సన్మానించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిసిల రుణాల దరఖాస్తు గడువు పొడిగించాలి

### జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



హుజురాబాద్ రూరల్, జూన్ 18 (మనం న్యూస్): బిసి కులవృత్తి దారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రుణాల దరఖాస్తు గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని జనతాదళ్ సెక్యులర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ధృవీకరణ పత్రాల కోసం అర్హులైన వారు తహశీల్దార్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు తక్కువగా ఉన్న పరిస్థితుల్లో సంబంధిత తహశీల్దార్లతో పాటు కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీ సేవ కేంద్రాల దగ్గర జనం క్యూ లైన్ లో నిల్చుని ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయల సహాయం కోసం దరఖాస్తు చేసే క్రమంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాసు వడ్లూరి ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ప్రణవ్ ఆర్థిక సహాయం



హుజురాబాద్ రూరల్, జూన్ 18 ( మనం న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ యువ నేత వొడితెల ప్రణవ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు బీఆర్ఎస్ యూత్ నాయకుల ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు జోంగోని రాజ్ కుమార్, దొడ్డిపెల్లి రాకేష్ కుమార్, మధుకర్ రెడ్డి, మునిగంటి తిరుపతి, వినయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో ఘనంగా 'మంచినీళ్ల పండుగ'



హుజురాబాద్ రూరల్, జూన్ 18 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచి నీళ్ల పండుగను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గంధె రాధిక ఆధ్వర్యంలో మంచి నీటి ట్యాంకుల సందర్శన కార్యక్రమము నిర్వహించారు. ఇందులో భాగంగా మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకుల వరకు ర్యాలీ నిర్వహించి, నీటి సరఫరా జరిగే విధానాన్ని పరిశీలించారు. అనంతరం నీటి సరఫరా విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిల్ సభ్యులు కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, మునిసిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా చేనేత సెల్ కో-కన్వీనర్‌గా ప్రకాష్

సిరిసిల్ల, జూన్ 18 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ చేనేత సెల్ కో-కన్వీనర్ గా సీనియర్ బీజేపీ నాయకులు సుంచు ప్రకాష్‌ను నియమిస్తున్నట్లు జిల్లా చేనేత సెల్ కన్వీనర్ తడుక విజయ్‌కుమార్ ప్రకటించారు. ఈ మేరకు జారీ చేసిన నియామకపత్రాన్ని నియోజకవర్గ బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ ప్రకాష్‌కు



అందించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్, అవునూరి రమాకాంత్, ఓబిసి మోర్చా రాష్ట కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాస్, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడేపు రవీందర్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరి భాస్కర్, జిల్లా కార్యదర్శి గజభింకార్ చెందు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెయింటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



శంకరపట్నం, జూన్ 18 (మనం న్యూస్): శంకరపట్నం మండలం పెయింటర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా మోరె శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా గంపల బాలరాజ్, ప్రధానకార్యదర్శిగా మారుముల్ల వీరయ్య, సంయుక్త కార్యదర్శిగా గొల్లపల్లి అనిల్, కోశాధికారిగా ఎడ్ల హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎండి.బాబుమియా, మెరుగు రాజేందర్‌లు ఎన్నికయ్యారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హుజురాబాద్ రూరల్, జూన్ 18 (మనం న్యూస్): హుజురాబాద్ పట్టణంలోని విశ్వ ప్రగతి విద్యాలయం 1994 -95 విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆదివారం పట్టణంలోని మధువని గార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ గత స్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాడ రాజిరెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి, కేతిరి సంపత్ రెడ్డి, రవిశంకర్ శుక్ల, అర్చన జే అవస్తీ, కేతిరి భాగ్యరేఖ, వెంకట రమణ దేవి, కరీం, ఆనందం, తిరుణహరి మధుకర్. విద్యార్థులు ఆళ్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, రాజిరెడ్డి, విజేందర్ రెడ్డి, వినోద్, ఖాజీపేట వెంకటరమణ, శ్రీలక్ష్మి, విజయ, సునీత, శ్యామల సరిత, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం



చిగురుమామిడి, జూన్ 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సం దర్భంగా చెల్పూరి విష్ణుమాచారి అయిదో సారి అధ్యక్షులుగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ప్ర. దాన కార్యదర్శిగా మంతెన సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీరాముల సత్తయ్య, కోశాధకారిగా చేల్పూరి శంకరా చారి, సహాయ కార్యదర్శిగా, మామిడాల సాంబమూర్తి, మంతెన కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా పెందోట రఘు, మంతెన మధు, మంతెన శ్రీకాంత్, శ్రీరాముల మహేందర్, చెల్పూరీ సదానందం, మంతెన శ్రీనివాస్, సలహా దారులుగా శ్రీరాముల చంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చెల్పూరీ సుందయ్య, మంతెన కనుకయ్య,శ్రీ రాముల కనుకయ్యా, బండోజు రాజేందర్, సభ్యులు విశ్వపతి లింగమూర్తి, లక్ష్మిపతి ఉత్తమాచారి, వెంకటస్వామి, సతీష్, రవీందర్, వైకుంఠం, రమేష్, అంజయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 32 ఏళ్ల తర్వాత ఒకే చోటకు చేరిన మిత్రులు



చిగురుమామిడి, జూన్ 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 32 ఏళ్ల తర్వాత పాఠశాల వేదికగా కలుసుకున్న బాల్య మిత్రులు ఒకరికొకరు క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ, గత స్మృతులను నెమరువేసుకున్నారు. విద్యార్థి దశలో చోటుచేసుకున్న సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు లక్ష్మీనారాయణ, నరసింహారావు, భూపతిరెడ్డి లను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మేడబోయిన తిరుపతి, పన్యాల నాగిరెడ్డి, ముద్ర కోలా మురళి, గొల్లపల్లి సత్యనారాయణ, పన్యాల శ్రీనివాస్ రెడ్డి, తంబల శ్రీనివాస్, నారాయణపురం రవి, ఎలుక దేవయ్య ,మహేందర్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దాహం తీర్చిన 'మిషన్ భగీరథ'



తిమ్మాపూర్, జూలై 18 (మనం న్యూస్): తెలంగాణ దాహం తీర్చిన పథకం మిషన్ భగీరథ అని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీలోని మిషన్ భగీరథ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర భగీరథుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు సారథ్యంలో రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి నల్లాల ద్వారా పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటిని శుద్ధి చేసి రాష్ట్రం లోని కోట్లాది మంది దాహార్తిని 'మిషన్ భగీరథ' తీరుస్తుందన్నారు. రాబోయే తరాల తాగునీటి అవసరాలను తీర్చే భారీ మౌలిక సదుపాయాలు, అత్యాధునిక నీటి సరఫరా వ్యవస్థతో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ జల్' పథకం పేరుతో అమలు చేస్తుండటం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని వివరించారు. గుక్కెడు నీటి కోసం తండ్లాడిన రోజులు, బిందెడు నీళ్ల కోసం కిలోమీటర్ల దూరం నడిచిన జనాలు.. ఎండాకాలం వచ్చిందంటే 'పానీ'పాట్లతో అల్లాడి పోయిన ప్రజలు..సమైక్య పాలనలో తాగు నీటి కోసం సతమతమైన పరిస్థితి నేడు పోయిందని చెప్పారు. ఎల్ఎండి కాలనీలో ఉన్న మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం 1800 కోట్లతో నిర్మాణం అయి, 125 ఎంఎల్డి నీటి శుద్ధి కేంద్రంలో శుద్ధి చేసి 1610.95 కి. మీ పైపుల ద్వారా మంచి నీరు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. రసమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ రామకృష్ణ రావు, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో

# యువత పాల్గొనాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్, జూన్ 18 (మనం న్యూస్): రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యువత పాల్గొని నైపుణ్యాన్ని మెరుగుపరచుకుంటూ విలువైన బహుమతులు గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కోరారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో క్విజ్ పోటీలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ కోసం పొడగించబడిన తేదీ వివరాల గూర్చి యువతకు వివరించారు. 60 నిమిషాలు 60 ప్రశ్నలు ఆన్లైన్ క్విజ్ లో ఉంటాయని, యువత ఎక్కడున్నా ఆన్లైన్లో మొబైల్ ద్వారా పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. 16 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులు ఈ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొనేందుకు అర్హులు అని తెలిపారు. జూలై 2న ఆన్లైన్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిందం శ్రీనివాస్, నాయకులు అన్నల్దాస్ భాను, దేవరాజు, వేముల వేణు, పిట్టల దేవరాజు, చొడారపు రాజు, దొంత రవి, కూచన మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్లపల్లి సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్, జూన్ 18 (మనం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి గ్రామ పంచాయితీకి పచ్చదనం, పరిశుభ్రత, సాలిడ్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ విభాగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పం చాయితీగా అవార్డును సాధించింది. అదే విధంగా అభివృద్ధిలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐఎస్ఓ-9001 సర్టిఫికెట్ కూడా పొందింది. ఈ సం దర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ మాదాడి భారతి-నర్సింహారెడ్డి ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఘనంగా సన్మానించి, గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ఎల్ పి కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి, ఎంపీటీసీ సంప త్ రెడ్డి, ఉప సర్పంచ్ సుద్దాల రాజేష్, వార్డు సభ్యులు గుమ్మడి రాజు, శనివారపు యాదగిరి, కామల్ల సర వ్వ, తదితరులు పాల్గొన్నారు.

### జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో

## పారమిత విద్యార్థుల ప్రభంజనం



కరీంనగర్, జూన్ 18 (మనం న్యూస్): జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పారమిత విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ నెలలో జరిగిన అడ్వాన్స్‌డ్ పరీక్ష లో మొదటి బ్యాచ్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ముగ్గురు విద్యార్థులు ఐఐటీలో సీటు పొందే అర్హత సాధించారు. ఈ పాఠశాలకు చెందిన కేతిరెడ్డి హర్షవర్ధన్ ఆలిండియా 4415 ర్యాంకు సాధించగా, కందు కూరి అభిజ్ఞ 5229వ ర్యాంకు, ఎం.తేజేశ్వర్ ఉత్తమ ప్రతిభ కనబరచారు. కాగా ఇదే బ్యాచ్ విద్యార్థులతోనే దాదాపు పది మంది విద్యార్థులు ఎన్ఐటీలో సీటు సాధించడం గమనార్హం. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ ద్వారా ఐఐటి ఆశయాలను సాకారం చేయడంలో పారమిత ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ రశ్మిత, అనుకర్ రావు, ప్రసూన, వినోద్ రావు, వియుఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సమన్వయకర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంచి నీళ్ల పండుగ



మానకొండూరు, జూన్ 18 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మానకొండూరు మండలంలో ఆదివారం మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఏఈ శిరీష , వార్డు సభ్యులు నాగరాజు, కార్యదర్శి, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సిరిసిల్ల టౌన్, జూన్ 18 (మనం న్యూస్): సిరిసిల్ల అర్బన్ పరిధిలోని ముష్టిపల్లి, భూపతి నగర్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి దాదాపు 30 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముష్టిపల్లి గాంధీ చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం గూర్చి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ కారణంగానే తమ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తల వలసలు పెరుగుతున్నాయన్నారు. పేద ప్రజల సంక్షేమం పట్ల ఇప్పుడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలను గుర్తించి 15 వేల అంత్యోదయ రేషన్ కార్డులను అందజేసి 35 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు గద్దినెక్కాక అంత్యోదయ రేషన్ కార్డులు కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారిని గుర్తించి కుటుంబంలో ఒకరికైనా పెన్షన్ అందించిన పాపాన పోలేదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీలకు లక్ష సాయం అని ప్రకటించిన ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఆన్లైన్లో సర్వర్ డౌన్ అని చెప్పి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. నిరుద్యోగులకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు మూడు రూపాయలు కూడా ఇవ్వలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి సంక్షేమ పాలన దిశగా ముందుకు సాగాలని సంగీతం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన అయ్యగారి రాజు, బండారి బాలయ్య, బల్ల గానయ్య, అంకం రాజు, ఆడెపు బుచ్చయ్య, ఆకుబత్తిని రామచంద్రం, తడుక బాలకిషన్, మాదాసు రాములు, ఎర్రవెల్లి సాల్మన్ రాజు, హెల్ది కనకయ్య, తిప్పవరం వినయ్, ఎస్కే ఖజా, దస్తగిరి, కాసారపు నారాయణ, కాసారపు సాగర్, కుర్రి విష్ణు, ఎక్కల్దేవి పవన్, సిహెచ్. రాకేష్, అడ్డగట్ల శేఖర్, భోగ సంగీత్, జడల తిరుపతి, ఎల్ల నిఖిల్, కె. లవన్ తదితరులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనాథ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిందమ్ శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఆకినే సతీష్, కాంగ్రెస్ నాయకులు అన్నల్దాస్ భాను, పిట్టల దేవరాజ్, వేముల వేణు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే బిజెపి, బిఆర్ఎస్ నాయకుల రాద్ధాంతం

### చిత్తశుద్ధి ఉంటే వారం రోజుల్లో ఆర్వోబి పనులు ప్రారంభించాలి

### సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి

### రైల్వేట్రాక్ వద్ద నగర కాంగ్రెస్ నిరసన

కరీంనగర్, జూన్ 18 (మనం న్యూస్): నగరంలోని తీగలగుట్ట పల్లి వద్ద ఆర్వోబి నిర్మాణం విషయంలో బిజెపి,బిఆర్ఎస్ నాయకుల అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసం ఇరుపార్టీల నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకుల వైఖరిని ఖండిస్తూ రైల్వే ట్రాక్ వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఒకవైపు ఇబ్బంది పడుతుంటే జాప్యానికి కారణం మీరంటే మీరని ఒకరిపై మరొకరు నెట్టేసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఎంపి బండి సంజయ్ కుమార్,మాజీ ఎంపి వినోద్ కుమార్ అసమర్థత వల్లే ఆర్వోబికి నిధులు మంజూరు కాలేదని విమర్శించారు. ప్రతిరోజు కొన్ని వేలమంది ప్రయాణీకులు ఇబ్బంది పడుతుంటే స్కూలు బస్సులు, అంబులెన్సులు గేటు వేసినప్పుడల్లా నిలిచిపోతుంటే చిత్తశుద్ధి లేని నాయకులు సంవత్సరాలకొద్ది జాప్యం చేసి మా ఘనత అంటే మాఘనత అని ప్రకటలిచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందుల పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెతుకు కాంతయ్య, ఎండి తాజ్, శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం విలాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, ఖమ్రొద్దిన్, దండి రవీందర్,దన్నసింగ్, బత్తిని చంద్రయ్య,అబ్దుల్ భారీ,షబానా మహమ్మద్, ఊరడి లత,మామిడి సత్యనారాయణ రెడ్డి,ముక్క భాస్కర్,సలీమొద్దిన్,షేక్ షేహన్న, ఎగ్గడి శారద,నిహాల్ అహ్మద్,కంకణాల అనిల్ కుమార్,బొబ్బిలి విక్టర్,అన్న జ్యోతి, నెల్లినరేష్,నదీమ్,గంగుల దిలీప్ కుమార్,కుంబాల రాజ్ కుమార్,హనీఫ్, ఇమామ్ ,ఎండి బషీర్,దామోదర్,సాయిరాం, ఆంజనేయులు,జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సేవ ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి

### ఎల్ఐసి ధర్మపురి బ్రాంచి మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి



రామడుగు, జూన్ 18 (మనం న్యూస్): సామాజిక సేవ ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా గుర్తించి గ్రామాలలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ధర్మపురి ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ బీరెడ్డి ప్రేమ్ సాగర్ రెడ్డి కోరారు. పెద్దపెల్లి జిల్లా కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కంపెనీ మేనేజర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వంచ వెంకట్ రెడ్డి ,మండల స్థాయి ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డు అందుకున్న వంచ భాగ్యరాణిలను రామడుగు మండలం వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూ ప్రజలకు సేవలు అందించడం దేవుడు ఇచ్చిన గొప్పవరమన్నారు. ప్రతి ఉద్యోగి అందరికీ తన వంతుగా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్ రెడ్డి, శ్రీ వినాయక రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు వంచ రాజి రెడ్డి, రాళ్లబండి సంతోష్ రెడ్డి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి వంచ కిష్టారెడ్డి, గంగాధర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాళ్ల బండి జనార్దన్ రెడ్డి, వెదిర గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు వంగల భూమిరెడ్డిలతోపాటుగా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి పశ్చిమ జోన్ మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా రతన్ సింగ్



కరీంనగర్, జూన్ 18 (మనం న్యూస్): నగర బిజెపి పశ్చిమ జోన్ మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా నగరంలోని 19వ డివిజన్ కు చెందిన సర్దార్ రతన్ సింగ్ ను నియమితులయ్యారు. ఈ మేరకు మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సమీపర్వేజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన నియామకం పట్ల మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సర్దార్ బల్బీర్ సింగ్, జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రతన్ సింగ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బిజెపిని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా మంచినీళ్ల పండగ




శంకరపట్నం, జూన్ 18 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో మంచినీళ్ల పండుగ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహమ్మద్ ఖాజా బషీరుద్దీన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ బి మొగిలి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మల్కపేట ట్రయల్ రన్ విజయవంతం



రాజన్న సిరిసిల్ల, జూన్ 18 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 9లో భాగంగా మల్కపేట వద్ద నిర్మించిన జలాశయం ట్రయల్ రన్ విజయవంతమైంది. ఆదివారం వేకువ జామున 12:40 నుంచి 1:40 గంటల వరకు నిర్వహించిన ట్రయల్ రన్‌ను కలెక్టర్ అనురాగ్ జయంతి, ఇఇ గంగం శ్రీనివాస్‌రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షించారు. మల్కపేట జలాశయాన్ని సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించనుండగా, అందుకు అనుగుణంగా గత నెల 23 న మొదటి పంపు ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జామున రెండో పంపు ట్రయల్ రన్ విజయవంతం చేశారు. దీంతో మల్కపేట జలాశయం రెండు పంపుల పనితీరు పట్ల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. రెండో పంపు ట్రయల్ రన్ కూడా సక్సెస్ అవ్వడం పట్ల మంత్రి కె.తారక రామారావు, కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు.



## ప్రాణసంకటంగా మారుతోన్న మట్టి టిప్పర్ల రవాణా



తిమ్మాపూర్, జూన్ 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ సమీపంలోని రిజర్వాయర్ పరిధిలో దాదాపు గత రెండు నెలలుగా నిరంతరం మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రతి రోజు వందల్లో మట్టి టిప్పర్లు రాక,పోకలు సాగిసున్నా యి. కొన్ని సంద ర్భాల్లో రాంగ్ రూట్ లో రాక, పోకలు సాగిస్తున్న సందర్భంలో ప్రధాన రహదారిపై ఈ మార్గంలో వెళుతున్న వాహనదారులకు, ప్రయాణికులకు ప్రాణ సంకటంగా, తీవ్ర ఇబ్బందికర పరిస్థితిగా మారాయి. మట్టిలోడుతో టిప్పర్లు ప్రధాన రహదారి పైకి వెళ్తున్న క్రమంలో రహదారి మొత్తం పూర్తిగా దెబ్బతిని, తారు రోడ్డుపై మట్టి దెబ్బలు పేరుకు పోవడంతో, ఆ మార్గం గుండా వెళుతున్న ప్రయాణికులు, వాహనదారులకు ప్రయాణంలో అకస్మాత్తుగా వచ్చిన మట్టి దిబ్బలతో, దుమ్ముతో కండ్లు కనబడక వాహనాలు అదుపు తప్పడంతో పాటు తరచూ ప్రమాదాల బారిన పడు తున్నారు. మట్టి తరలింపు ప్రక్రియ నిబంధనలు అనుసరించా, నిబంధనలకు విరుద్ధమా, దాని లెక్క పత్రం మాత్రం సంబంధిత అధికారులకు, ప్రజాప్రతి నిధులకే తెలియాలి. ఏది ఎలా ఉన్నా మట్టి టిప్పర్ల రాక,పోకల వలన దుమ్ము, ధూళితో పాటు వాహ నదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు, సమస్యలు మాత్రం ఎదుర్కొంటున్నారు. ఇక నైనా జిల్లా యంత్రాంగము, అధికారులు మేల్కొని మట్టి టిప్పర్ల ద్వారా తరలింపు ప్రక్రియలో వాహన దారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలగ కుండా, ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు, నియమ, నిబంధనలు, ప్రమాణాలు పాటించాలని పలువురు వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా మంచినీళ్ల పండుగ నిర్వహించారు




కాల్వశ్రీరాంపూర్,జూన్ 18 మనం న్యూస్ : కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం రోజున సర్పంచి కొనకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల భాగంగా తెలంగాణ మంచినీళ్ల పండుగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మిషన్ భగీరథ పైప్లెన్ ద్వారా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి తెలంగాణ ప్రభుత్వం నీటి సమస్యను పూర్తిగా తొలగిపోయిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడి తిరుపతి,వార్డు సభ్యులు గుడ్ల సంపత్,దామ లావణ్య రమేష్,మేడి మానస దేవేందర్,పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్,ఆర్డబ్ల్యూఎస్ అనిత,వివో ఏలు సృజన,ఈర్ల సుజాత,జంగిలి అరుణ,అంగన్వాడీ కార్యకర్తలు సునీత,నాగమణి,ఆశవర్కర్లను అంబాల సుమలత,కొండ శైలజ,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# దేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### నీరే జీవధారం నీరు లేకుంటే జీవనమే ప్రశ్నార్ధకం

### మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి మంచినీరు

### రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కొత్తపల్లి,జూన్18( మనంన్యూస్)దేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి పల్లెకు, గ్రామాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ శాఖ



ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం లోని ఎలగందల్ ఫిల్టర్ బెడ్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు సమైక్య రాష్ట్రంలో నీళ్ల కోసం అరిగోస పడ్డామని, గోదావరి ప్రక్కనుండి పోయేదని కానీ తెలంగాణలో ఆగేది కాదని బావులు, బోర్లు ఎండిపోయావని నీళ్ల కోసం మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి బిందె మీద బిందె పెట్టుకొని నీళ్లు తీసుకొని వచ్చే వారని నీళ్లు లేక, కరెంటు లేక ప్రజలు అరిగోస పడ్డారని అన్నారు.రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం తెలంగాణలో ఎక్కడా చూసిన నెర్రలు బారిన చెరువులు, ఎండిపోయిన బావులు, నీటికోసం కిలోమిటర్ల కొద్ది దూరంపోయి నీళ్లను బిందెలలో ఎత్తుకొని వచ్చే పరిస్థితులు తెలంగాణాలో సాక్షాత్కరించేవని అన్నారు. తెలంగాణను ఆనుకొని గోదావరి ప్రవహిస్తున్న, సింగరేణి బొగ్గు గనులు నిక్షేపంగా ఉన్న వాటిని ఏమాత్రం తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం వినియోగించబడలేదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మంచి నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారాన్ని చూపేలా 2015 లో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిందనితె లిపారు. ప్రధాన రిజర్వాయర్లలోని 19 నీటిని తోడే బావులు, 50 మంచినీటి ని శుద్ధిచేసే కేంద్రాలు, 2983 నీటిని తోడే పంపులు మరియు 56 వేల కిలో మీటర్ల ప్రధాన పైపులైన్లు ప్రధాన ట్యాంకులను నిర్మించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 100 లీటర్లు, మున్సిపాలిటీలలో 135 లీటర్లు, కార్పొరేషన్ల పరిదిలో150 లీటర్ల నీటిని ప్రతిఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. ఇటింటికి నీరందించుకోవడంతో 2022 లో నిత్య నీటి సరఫరాల చేసే మొదటి రాష్ట్రంగా తెలంగాణ అవార్డ్ ను గెలుచుకొందన్నారు. పంటను సాగుచేసే ప్రతిరైతుకు రైతుబందును అందిస్తున్నామని, ఎదైన కారణంచేత రైతు మరణిస్తే ఆరైతు కుటుంబ ఆగం కాకుండా రైతుభీమాను అందిస్తున్నామన్నారు. ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా ఉండేందుకు కళ్యాణలక్ష్మీ పథకాన్ని అందించామని, బిడ్డ, తల్లి ఆరోగ్యం బాగుండాలని



ఉద్దేశంతో న్యూట్రిషన్ కిట్ లను ఇస్తున్నామని తెలిపారు. కుల, మత, వర్గాలకు తావులేకుండా బావితరాలకు గుర్తుండిపోయోలా అందరం సంతోషంగా జరుపుకునే దశాబ్ది ఉత్సవాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ అమరేందర్, ఈఈ రామ్ కుమార్, డి ఏ ఓ నాగ సిద్దేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రెడ్డవేణి మధు , కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, యంపిపి లు టి.లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, జెడ్ పి టి సి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి

## ఫలపంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు



కొత్తపల్లి, జూన్ 18 (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూ ర్లోని శ్రీ దుర్గాభవానీ ఆ లయంలో నిర్వహిస్తోన్న ఆషాడమా స శాఖాంబ రీ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమావాస్యను పురస్క రించుకుని దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధి కారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఫలపం చామృతా భిషేకం, విశేష హారతు లు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం శాఖాంబరీ ఉత్సవా లకు సకల దేవతలను ఆహ్వానిస్తు ధ్వజారోహణ పూజా కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబి య్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## జూన్ - 19 న తెలంగాణ

## హరితోత్సవం వేడుకలు నిర్వహణ

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి,జూన్ 18 మనం ప్రతి నిధి) : తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 19 న సోమవారం తెలంగాణ హరితోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ హరితోత్సవం వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని గ్రామాలలో పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. సిరిపురంలోని సుందిళ్ల బ్యారేజీ వద్ద,మేడారం పంప్ హౌస్ వద్ద,కన్నాలలోని అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ మిని స్టేడియం ప్రాంతంలో,పెద్దపల్లి డిగ్రీ కళాశాలలో హరితోత్సవం వేడుకల సందర్భంగా మొక్కలు నాటుతున్నట్లు,ప్రజలంతా పెద్ద ఎత్తున హరితోత్సవ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ సంరక్షణలో భాగంగా మొక్కలు నాటి,నాటిన మొక్కల సంరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం అసిఫాబాద్, జూన్ 18 (మనం న్యూస్): రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి తాగేందుకు శుద్ధ జలం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించడం జరిగిందని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండుగను పురస్కరించుకొని జిల్లాలోని మాణిక్ గూడ, అడ ప్రాజెక్టు వద్ద 115 ఎం. ఎల్. డి. నేటి శుద్ధికరణ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, మిషన్ భగీరథ ఇఇ వెంకటపతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోన్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాలలో సైతం ట్యాంకులు నిర్మించి పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందింస్తోన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రతి ఆదివాసి గ్రామాలతో పాటు ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు సైతం శుద్ధమైన తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 15 మండలాలకు తాగునీరు అందిస్తున్నట్లు, బోర్లు పడని గ్రామాలకు పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, జోడేఘాట్ ప్రాంతానికి నీరు అందించడంలో



అధికారుల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తెలంగాణ చరిత్ర, మిషన్ భగీరథ కార్యక్రమం పై చేసిన ప్రదర్శనను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, జడ్పిటిసి సభ్యులు అరికెల నాగేశ్వరరావు, అజయ్ కుమార్, ఎంపీపీలు మల్లికార్జున్, జుమ్మిడి సౌందర్య, పెందూర్ మోతిరామ్, ముండే విమలబాయి, మిషన్ భగీరథ ఎస్ ఈ లు, ఈ ఈ లు, డిఈఈ లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితా ప్రకారం

## ఇంటింటా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్

కరీంనగర్ బ్యూరో,జూన్18 (మనం న్యూస్): ఓటర్ జాబితా ప్రకారం ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని పోచమ్మ వాడ 39వ వార్డు మరియు ఎలగందల్ గ్రామంలో ఓటరు జాబితా ఇంటిటి సర్వేను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాబితాలోని వివరాల ప్రకారం ఇంటినెంబరు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగితెలుసుకున్నారు. జాబితాలో ఓటరుగా నమోదైన ఓటరు మరోచోటకు బదిలైన, మరణించిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్, తాసిల్దార్ వెంకట్ రెడ్డి , బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరం

**- మిషన్ భగీరథ ద్వారా నీటి సంక్రమిత వ్యాధులు తొలగిపోయాయి**

**- ఆర్వో కంటే నాణ్యమైన నీటిని మిషన్ భగీరథ క్రింద ఇంటింటా సరఫరా**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**





పెద్దపల్లి,జూన్ 18 మనం ప్రతినిధి : ప్రభుత్వం సరఫరా చేసి మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరమని,శుద్ధి చేసిన నాణ్యమైన నదీ జలాలను ప్రభుత్వం ఇంటింటికి నల్లాల ద్వారా సరఫార చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం అంతర్భాగం ముర్మురులోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ళ పండుగ దినోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు.మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీటి సరఫరా అందడంపై రూపొందించిన వీడియో,ముర్మురు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా శుద్ధి చేసిన నీటి సరఫరా అనుసరంచిఏ విధానంపై రూపొందించిన వీడియోలను ప్రదర్శించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గతంలో త్రాగునీటి కోసం బోరింగులు,బావుల చుట్టూ తిరిగి చాలా ఇబ్బందులకు గురయ్యామని,నేడు సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రతి ఇంటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన గోదావరి,కృష్ణనది జలాలు అందించాలని ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టిందని,దీనిని పూర్తి చేయడంలో అధికారులు,సిబ్బంది పోషించిన పాత్ర అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో అనేక అవరోధాలు వచ్చినప్పటికి వాటిని పరిష్కరిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులతో నమన్వయం చేసుకుంటూ విజయవంతంగా ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే చీకటి మయం అవుతుందని శాపాలు పెట్టిన వారు ఆశ్చర్య పోయే విధంగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఇంటింటికి త్రాగునీరు అందిస్తుందని అన్నారు. గతంలో వేసవికాలంలో గ్రామాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు వస్తే ఖాళీ బిందెల ప్రదర్శనలు,నిరసనలు ఉండేవని,నేడు వాటిని పూర్తిస్థాయిలో తొలగించామని,ఇంత పెద్ద వ్యవస్థ నిర్వహణ సమయంలో చిన్న,చిన్న ఇబ్బందులు వస్తే దానిని భూతద్దంలో చూపే వారు గత దుర్భర పరిస్థితులను గుర్తుంచుకోవాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తెలంగాణ మంచినీటి పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 2014 కంటే ముందు గ్రామాల్లో పర్యటిస్తే ఖాళీ బిందెల ప్రదర్శనలు,నాయకుల వాహనాలకు నీటి బిందెలు అడ్డం పెట్టె వారని,జిల్లా అధికారులు ప్రత్యేక బృందాల ద్వారా బోర్లను ఏర్పాటు చేసి సరఫరా చేసేవారని అన్నారు. గతంలో ప్రజలు బోర్ నీరు త్రాగడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడేవారని,నీటి సంక్రమిత వ్యాధులతో ప్రజలు అలమటించేవారని,వీటికి శాశ్వత పరిష్కారం కోసం మిషన్ భగీరథ కార్యక్రమం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 2 వేల పైగా కిలో మీటర్ల పైప్ లైన్ వేసి,321 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికి శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఎత్తైన ప్రాంతానికి నీటి పంపింగ్ చేసి గ్రావీటి ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని అన్నారు. జిల్లాలోని గ్రామాలలో అంతర్గత పైప్ లైన్ పూర్తిచేసి నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన నదీ జలాలు సరఫరా చేయడం లేదని,పేద ప్రజలపై సీఎం కేసీఆర్ కు ఉన్న చిత్తశుద్ధి,ప్రేమకు నిదర్శనం మిషన్ భగీరథ కార్యక్రమని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా లోయర్ మానేర్ డ్యాం నుంచి త్రాగునీరు అందించిన సీఎం కేసీఆర్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు.అంతకు ముందు జిల్లాలో ప్రజాప్రతినిధులు,పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు ముర్మురు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శింపజేసి నీటి శుద్ధి చేసే ప్రక్రియ వివరించడం జరిగింది. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాంగణంలో ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్,జెడ్పీటిసిలు, ప్రజాప్రతినిధులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,మిషన్ భగీరథ గ్రిడ్ అధికారి కె.పూర్ణచందర్,మిషన్ భగీరథ అధికారులు,వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఫణింద్ర,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.









## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉదయ్‌నందన్‌రెడ్డి

వీణవంక-జూన్17(మనం న్యూస్): మండలకేంద్రానికి చెందిన గంట కొమురయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు.విషయం తెలుసుకున్న యుప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి మృతుని కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యయాదవ్, అమృత ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, చిట్టి,శ్రీనివాస్ ,రాయమల్లు, రమేష్, సుదర్శన్ ,కుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మంచినీళ్ల పండగ



రామగిరి,జూన్ 18 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం రోజున సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ మంచినీళ్ల పండుగ నీళ్ల పండుగ రోజును ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు మిషన్ భగీరథ పైప్ లైన్ వద్ద బిందెలలో నీళ్లు తీసుకుని భారీ ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ వచ్చిన తర్వాత మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీటి సమస్య పూర్తిగా తొలగిపోయిందని మహిళలు హర్షం వెళ్ళబుచ్చారు. రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలు రేగళ్ల పద్మ,సింగరవేన మమత,విష్ణు భక్తుల సమత,సుందరి ధనలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సందేవన కుమార్,మండల వెంకటీ,జక్కుల ఆశాలు,బాద్రపు కృష్ణ,కొండు వేణు,ఎలుక గట్టయ్య, జక్కుల శ్రీనివాస్, మెడగోండ తిరుపతి,ఎండి రహీం,గుండ రాధయ్య,గాదె మొండయ్య,గుమ్మడి లక్ష్మయ్య,నగునూరి సతీష్,బెజ్జాల బాణయ్య,ముక్కెర సారథి,మేకల బక్కయ్య, పొనగంటి రాజయ్య,కండె సంజీవ్,బేజ్జల పోశం,బూత్కురి శ్రీనివాస్,సింగరవేన రవి,మేకల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ అభివృద్ధికి ఎంతో కృషి



వీణవంక-జూన్18 (మనంన్యూస్) : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు కోట్లాది రూపాయలు బడ్జెట్ కేటాయించి ఎంతో అభివృద్ధి చేస్తున్న ఘనత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకే దక్కుతుందని హరీష్‌రావు టీమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అప్పని హరీష్‌వర్మఅన్నారు. ఆదివారం రాష్ట్రంలో కంటి వెలుగు పథకం ద్వారా 1.61 కోట్ల మందికి 60 రోజుల్లో కంటి పరీక్షలు నిర్వహించిన సందర్భంగా మంత్రి హరీష్‌రావు నివాసంలో ఆయనను అప్పని హరీష్ వర్మ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగంగా ఆరోగ్య తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరీష్‌రావుకు రాష్ట్రకమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కంటి వెలుగు పథకం ప్రారంభించననాటి నుండి నేటి వరకు మొదటి ,రెండవ విడతలో భాగంగా 1.61 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఇందులో 40.59 లక్షల మందికి దృష్టి సమస్యలు ఉన్నట్లుగా వైద్యులు గుర్తించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్రప్రభుత్వం రీడింగ్ గ్లాసుల పంపిణీలు 22.51 లక్షల మందికి, ప్రిస్క్రిప్షన్ గ్లాసుల పంపిణీలు 18.08లక్షల మందికి అందజేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం రాష్ట్ర ప్రజలు ప్రశంసలను అందుకుంటుందని కొనియాడారు. అంతేకాకుండా ఏ రాష్ట్రంలో చేయని విధంగా వేలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మెరుగైన వసుతులు కల్పించిందన్నారు. వివిధ ఆసుపత్రులలో వేలసంఖ్యలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ చేశారని, ఆరోగ్య తెలంగాణ కొరకు ఎల్లవేళలా కృషి చేస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు హరీష్‌రావు టీమ్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కాల్లేపు అజయ్, నాయకులు శ్రీకాంత్, సుమన్, కుమార్, జతిన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జి ప్రారంభ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,జూన్18 (మనంన్యూస్): కరీంనగర్ జిల్లాకే తలమానికంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ప్రారంభ వేడుకలలో ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులనునిర్వాహకులను ఆదేశించారు. ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చే ప్రారంభించనున్న కేబుల్ బ్రిడ్జి ప్రారంభ ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సుబ్బరాయుడు, ఇతర అధికారులు, నిర్వాహకులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలలో స్టేజి ఏర్పాటు మొదలు పార్కింగ్ వరకు ప్రతిఒక్కటి పకడ్బందీగా జరగాలని సూచించారు. ప్రవేశం నుండి తిరిగి బయటకు వెళ్లేవరకు లోటుపాట్లు లేకుండా చూడాలని, స్టేజి నుండి పార్కింగ్ వరకు ఇరువైపు బ్యారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎసిపి తులశ్రీనివాస్, కరీంనగర్ ఆర్టీఓ ఆనంద్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను కాపాడింది టి డి పి పార్టీ

### టిఎన్ టి సి ప్రధాన కార్యదర్శి సంజయ్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక




మంచిర్యాల, జూన్ 18 (మనం న్యూస్)సింగరేణి సంస్థను కష్టకాలంలో కాపాడింది టిడిపి పార్టీనే అని,సింగరేణి సంస్థ అప్పుల్లో పేరుకు పోయి బిఆర్ఎఫ్ వెళ్లిపోయినప్పుడు సుమారు 650 కోట్ల రూపాయలను అప్పుచేసి సింగరేణి సంస్థను కాపాడిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో టి ఎన్ టి యు సి అనుబంధ సంఘం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ నూతన కమిటీని ప్రకటించారు. అనంతరం విలేకరుల సమావేశంలో సంజయ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పక్షాన కొట్లాడి పోరాడిన పార్టీ టిడిపి పార్టీ అని సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను ఇవ్వాలని మొట్టమొదటిసారిగా 10% లాభాల వాటా ఇప్పించిన ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు . సింగరేణి సంస్థలో బిఆర్ఎస్ నాయకుల పెత్తనం కొనసాగుతుందని ప్రతి ఓపెన్ కాస్ట్ లో వాటాలు పంచుకుంటున్నారని ఆయన విమర్శించారు. కార్మికుల కష్టనష్టాలను గుర్తించింది చంద్రబాబు అని నూతన ఉద్యోగాల కోసం రన్నింగ్ పద్ధతిలో ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని ఆయన తెలిపారు . సింగరేణి కార్మికుల పక్షాన నిస్వార్థకంగా పోరాడే సంఘం టిఎన్టిసి అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు నిజాన్ని గుర్తించాలని సింగరేణి కాపాడిన తెలుగుదేశం వైపు కార్మికులు నిలబడాలని ఆయన సింగరేణి కార్మికులను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ పాలనలో కార్మికులు కర్షకుల తోపాటు దళిత బలహీనులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ సింగరేణిని నిలువు దోపిడీ చేస్తూ అప్పుల్లో ముంచుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణి కార్మికులు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టి ఎన్ టి యు సి ని ఆదరిస్తారని సింగరేణి ప్రాంతంలో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ నూతన కమిటీని సంజయ్ కుమార్ ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా పెద్దపల్లి సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శిగా ఠాగూర్ మనీ రామ్ సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు గద్దల నారాయణ. కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు రాజు. టిడిపి పట్టణ అధ్యక్షులు జక్కుల సమ్మయ్య .ఎండి హుస్సేన్. వాసాల సంపత్. కోడిపెల్లి రాజయ్య. ముల్కల లక్ష్మీరాజ్యం. గోలేటి సురేందర్. విజయగిరి శంకర్. దూడపాక రవి పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల జూన్ 18,( మనం న్యూస్): ప్రతి ఇంటికి పరిశుద్ధమైన త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో నిర్వహించిన మంచినీళ్ల పండగ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మిషన్ భగీరథ ఈ ఈ అంజన్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగేందుకు శుద్ధ జలం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించి త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 54 ఆవాసాలకు అందించిన నీటిని గత 9 సంవత్సరాల పాలనలో ఎంతో అభివృద్ధి చెంది ప్రస్తుతం 667 ఆవాసాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. 9 ఉన్న ఓ. హెచ్. డి. ఆర్. లను 32 కు పెంచుకోవడం జరిగిందని, 100 కిలోమీటర్ల మేర ఉన్న గ్రిడ్ పైపులైన్లను 1 వేయి 525 కిలోమీటర్ల పెంచుకోవడం జరిగిందని, ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించేందుకు 201 కిలోమీటర్లు ఉన్న పైపులైను వ్యవస్థను 2 వేల 729 కిలోమీటర్లు వ్యాపించి ఉన్న పైప్ లైన్ల ద్వారా నల్లా కనెక్షన్ అందించి త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. 418 ఉన్న ఓ. హెచ్. ఆర్. ను ప్రస్తుతం 981 కు పెంచుకోవడం జరిగిందని, 8 వేల 600 ఇండ్లకు ఉన్న నల్లా కనెక్షన్లను ఇప్పుడు 1 లక్ష 80 వేల ఇండ్లకు నల్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మహిళల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా శుద్ధమైన త్రాగునీరు ఏ విధంగా సరఫరా అవుతుందో ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా మంచినీళ్ళ పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి



మంచిర్యాల,జూన్ 18 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ లేమూరు శివారులోని అక్రమంగా వెలిసిన రియల్ ఎస్టేట్స్ అండ్ రిసార్ట్స్ పేరుతో నెలకొల్పిన అక్రమ లేఔట్ పై చర్యలు తీసుకోవాలి అని పార్టీబహుజన సమాజ్ పార్టీ మహిళా జోనల్ కన్వీనర్ మద్దెల భవాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మహిళా జోనల్ కన్వీనర్ మద్దెల భవాని మరియు మాజీ జిల్లా అధ్యక్షులు జాగిరి రాజేష్ మాట్లాడుతూ . అక్రమ వెంచర్ లకు ఎలాంటి అనుమతులు లేవని సుమారు 100 ఎకరాలలో చుట్టూ మామిడి తోటల మధ్యలో ప్రతి ఆదివారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు రియల్ ఏజెంట్లు కుమ్మక్కై మామిడి తోటలో విందులు ఏర్పాటు చేసి అమాయక ప్రజలను ఆహ్వానించి తమ మోసపూరిత మాటలతో నమ్మబలికి కోట్ల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు.ఈ తతంగమంతా అధికార పార్టీ నాయకుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా కొనసాగిస్తున్నారని తెలిపారు.రియల్ ఎస్టేట్ ఏజెంట్లు డి టి సి పి లేఅవుట్ అప్రూవల్ మార్కెటింగ్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ వెంచర్ వైపు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి గానీ రెవిన్యూ సిబ్బంది గానీ కన్నెత్తి చూడకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏజెంట్లు కలిసి చేస్తున్న మోసాలను గమనించి శ్రీ వనం రిసార్ట్స్ లో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సందీప్ రెడ్డి మందమర్రి మండల మహిళ కన్వీనర్ ఆసంపల్లి రమ బత్తుల సరిత సిద్దు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు